దళితబంధు ప్రచారం ఫుల్.. అమలు చేయడంలో నిల్ : నీరుడి స్వామి

గజ్వేల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో దళితబంధు ప్రచారం పెద్దఎత్తున జరుగుతుందని, దళితులకు ఇచ్చేది మాత్రం లేదని విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో దళితుల భూములు రైల్వే స్టేషన్‌కు, డంప్ యార్డులకు, కాల్వలకు తీసుకున్నారని, భూములు కోల్పోయిన దళితులకు దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ నియోజకవర్గంలో తొమ్మిది సంవత్సరాల పాలనలో దళితులకు చేసిందేమీలేదని, మూడు ఎకరాల భూమి ఇస్తానంటూ అధికారంలోకి వచ్చిన సిఎం కెసిఆర్ దళితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పేరుకేమో గజ్వేల్ జిగేల్ అంటున్న సిఎం కెసిఆర్ ఇలాకాలో దళితులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గజ్వేల్‌లో ఉన్న దళితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో దళితులకు న్యాయం చేయకపోతే సిఎం కెసిఆర్‌కు ఓటు ద్వారా గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

నేడు మెదక్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్

రామాయంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి పార్టీకి, జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం ద్వారా ఉత్పన్నమైన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 3వ తేదీ మంగళవారం మెదక్ పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం చేయడం జరిగిందని టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాం చందర్‌గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరోజు ఉదయం 11 గంటలకు సమా వేశమై కార్యకర్తలతో చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. తద్వారా భవిష్యత్ ప్రణాళికను ప్రకటిస్తా మన్నారు. తాను పార్టీలోనే ఉంటానని, తిరుపతిరెడ్డి వెంట వెళ్లే ప్రసక్తే లేదన్నారు. అయితే తిరుపతిరెడ్డి పది సంవత్సరాల పాటు పార్టీ కోసం కష్టపడ్డాడని, అతని సేవలు మరువరానివని, మరొక్కసారి రాజీనామా విషయం పునరాలోచించుకోమని కోరనున్నట్లు తెలిపారు. కార్యకర్తలందరము ఒక నిర్ణయం తీసుకోవడానికి ముందుకు వస్తున్నట్లు రాంచం దర్‌గౌడ్ వెల్లడించారు.

స్థానికులకు 10 శాతం డబుల్ బెడ్ రూం ఇళ్లు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త: నిరుపేదల స్వంత ఇంటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను మూడవ విడత లబ్దిదారులకు పంపిణి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కొల్లూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో 10 శాతం ఇండ్లను స్థానికులకే కేటాయిస్తామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ మిని ఇండియాగా పేరొందిందని, పక్షపాతం లేకుండా అర్హులైన వారికి ఇండ్లను కేటాయిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 75 గజాల స్థలాన్ని అందించడంతో పాటు సొంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ద్వార ఇంటి నిర్మాణానికి 3 లక్షల రూపాయలను అందిస్తున్నామన్నారు. నిరుపేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనే అమలు కావడం లేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరు, ఖైరతాబాద్ శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, దానం నాగేందర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ జిహెచ్‌ఎంసి కమీ షనర్ రోనాల్డ్ రోస్, కార్పోరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, నియోజకవర్గంలోని ఆయా మండలాల బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

జడ్పీ చైర్మన్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ-పంచాయతీ ప్రాజెక్టు మేనేజర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని సిద్దిపేట జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పురుషోత్తంరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మలకు జిల్లా కంప్యూటర్ ఆపరేటర్లతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు తొమ్మిది సంవత్సరాల నుండి ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా గ్రామపంచాయతీలకు సంబంధించి వివిధ పనులను అంతర్జాలంలో పొందుపరుస్తూ చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం తమకు పేస్కేల్ వర్తింపజేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్ళనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పనిచేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు దాదాపు 8 నుండి 10 గ్రామపంచాయతీలు ఉన్నాయని వాటికి సంబంధించిన అకౌంట్స్ (ప్రియసాఫ్ట్), జనన, మరణ దృవపత్రాలు జారీ చేయుట, ఇంటి పన్ను అంతర్జాలంలో పొందుపర్చుట, ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణాల అనుమతిని ఆన్‌లైన్‌లో అందజేయడమే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని విజయవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ-పంచాయతీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న తమకు ప్రస్తుతం గ్రామపంచాయతీల నుండి రొటేషన్ పద్ధతిన వేతనాలు అందుతున్నాయని, అలా కాకుండా ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావులను కోరుతున్నట్లు తెలిపారు. అలాగే మండల పంచాయతీ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునికి, జిల్లా డివిజనల్ అధికారి మల్లికార్జున్‌లకు సమ్మె నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మీ సమస్యల గురించి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు స్వామి, నవీన్, మహేష్, నర్సింలు, రాజేందర్, కరుణాకర్, శ్రీకాంత్, సోయెల్, నాగరాజు, పవన్, సతీష్, ఎల్లేశ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సాగుతున్న కెవైసి నమోదు

నాగల్‌గిద్ద, అక్టోబరు 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని రేషన్ దుకాణంలో కెవైసి నమోదు కార్యక్రమం చురుకుగా కొనసాగుతోంది. రేషన్ కార్డులో వారందరు కేవైసి విధిగా చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఆయా గ్రామాల్లో నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. గ్రామాల్లోని ప్రజలు రేషన్‌కార్డులో పేర్లు ఉన్న వారు గుంపులు గుంపులుగా చేరుకుని నమోదుకు తొందర పడవద్దని రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు కుషల్ పాటిల్ పేర్కొన్నారు. వేలి ముద్రలు రాని వారిక ఐరిస్ ద్వార కెవైసి చేస్తున్నామని వివరించారు.

కొనసాగుతున్న కెవైసి నమోదు కార్యక్రమం

మున్సిపల్ కార్యాలయంలో గాంధీకి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజు లరాజనర్సు

గాంధీజీ ఆశయాలు, ఆదర్శాలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 2, ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లాల్లో జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ కులసంఘాల్లో, యువజన సంఘాల్లో, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి అయన దేశ స్వాతంత్రం కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ..

సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం అవరణలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ సంపత్‌కుమార్, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలో..

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 2, ప్రభాతవార్త: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్‌లు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు శాంతియుత మార్గంలో పయనించాలని కలెక్టర్, జడ్పీ చైర్మన్‌లు సూచించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జడ్పీ సిఈఓ ఎల్లయ్య, డిప్యూటీ సీఈఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి కలెక్టరేట్‌లో..

మెదక్ అర్బన్, అక్టోబర్2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో గాంధీ చిత్రపటానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యారెడ్డి, అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సముపార్జన చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. అహింస మార్గంలో ఎటువంటి పనినైనా సాధించవచ్చని వారు చూపిన మార్గంలో పయనించి దేశానికి అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని అన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలతోనే తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, జడ్పీ చైర్మన్‌లు

గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

ఆర్యవైశ్య భవనం నిరుపేదలకు ఉపయోగపడాలి

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేటే నా కుటుంబం..మీకు సేవ చేయాలని ప్రతి రోజు భగవంతున్ని ప్రార్థిస్తా..దేవుడు ఇచ్చిన శక్తి ఉపయోగించి మీకు సేవ చేస్తానని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డు రాజీవ్ రహదారి సమీపంలో రూ.7 కోట్ల 5 లక్షలతో నిర్మించిన వైశ్య సంక్షేమ సమితి(వివిఎస్ కన్వెన్షన్) ఎమ్మెల్యే గణేష్‌గుప్తా, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సిద్దిపేట అర్యవైశ్య ప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. సిఎం కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని..పేద అర్యవైశ్యులకు ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వ్యాపారులపై దాడులు, మామూళ్ల దందా నడిచేదని నేడు సిఎం కెసిఆర్ పాలనలో అవి ఏమిలేవన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. వివిఎస్ కన్వెన్షన్ భవనం పేద అర్యవైశ్యులకు ఉపయోపడాలన్నారు. సిద్దిపేట పట్టణం ఎదగానికి వైశ్యులే కారణమన్నారు. సిద్దిపేట పట్టణంలోని అర్యవైశ్యులు చేపట్టే సేవలు ఎల్లలు దాటయన్నారు. గొప్ప పుణ్యం కలిగిన గడ్డ సిద్దిపేట గడ్డ అన్నారు. నాటి ఎన్నికల హామీ రైలు కూత నేడు నేరవేరుతుందని తెలిపారు. నాడు నినాదాలు మిగిలిపోయిన సిద్దిపేట రైలు కూతను సిఎం కెసిఆర్ నిజం చేశారని తెలిపారు. రైలు రాకతో వ్యాపారాలు బాగుపెరుగుతాయన్నారు. ఈనెల 3న సిద్దిపేట నుంచి రైలును ప్రారంభించడం జరుగుతుందన్నారు. రోజుకు రెండు మార్లు డీజిల్ రైలు సిద్దిపేట నుంచి హైదారాబాద్‌కు వెళ్తుందన్నారు. త్వరలోనే విద్యుత్ రైలు నడిచేలా రూ.150 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 5న రూ.3.50 కోట్లతో నిర్మించిన వెయ్యి పడకల అసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. వెయ్యి పడకల అసుపత్రిలో ప్రాణం తకరమైన వ్యాధులకు సైతం వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట అదు భ్తమైన కేంత్రంగా మారిందన్నారు. వివిఎస్ కన్వెన్షన్‌లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను దశల వారిగా పూర్తి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే గణేష్‌గుప్తా, ఎమ్మెల్సీదేశపతి శ్రీనివాస్, పోలీసు హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ దామోదార గుప్తా, టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, అర్యవైశ్య సంఘం ప్రతినిధులు గంప శ్రీనివాస్, కె.అంజయ్య, తోట అశోక్, నందిని శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అర్యవైశ్య సంఘం ప్రతినిధులు అనిల్ శ్రీనివాస్, రత్నాకర్, మాంకాల నవీన్, జిల్లా శ్రీనివాస్, పుల్లూరు శివకుమార్, మురంశెట్టి రాములు, కొర్తివాడ లక్ష్మ ణ్, ధర్మవరం బ్రహ్మం, నాయిని చంద్రం, మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు హరీష్‌రావును అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

పసుపు బోర్డు సరే..విభజన హామీల అమలేది మోడీజీ!

-బిజెపి,బిఆర్‌ఎస్ నాయకుల దొంగ డ్రామాలు

మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్,అక్టోబరు2,ప్రభాతవార్త: తెలంగాణలో గడిచిన పదేళ్ల కింద పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి పదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని ప్రధాని మోడీ సంతోషం వ్యక్తం చేయడం హాస్యస్పదంగా ఉందని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసుపు బోర్డు సరే..కానీ విభజన హామీలను ఇప్పటి వరకు కేంద్రం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విధానాన్ని అవమాన పరిచే విధంగా మోడీ మాట్లాడడం సబబు కాదని మండిపడ్డారు.తెలంగాణ బిజెపి నాయకులకు రోషం లేదని,వారు తెలంగాణ బిడ్డలమనే బ్రమలో ఉన్నారని ఒకసారి వారి డిఎన్‌ఎ పరీక్షలు చేయించుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పాటును తప్పుపట్టిన మోడీకి మద్దతు తెలుపుతున్న బిజెపి నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని స్పష్టం చేశారు.రాష్ట్రంలో బిజెపి ,బిఆర్‌ఎస్ పార్టీల దొంగ డ్రామాలు మొదలయ్యాయని,కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్‌ఆర్,మంత్రి కేటీఆర్‌లతో పాటు మోడీలు జీర్ణించుకోలేకపోగా వేరు,వేరుగా వేదికలు ఏర్పాటు చేసుకున్నా వారిద్దరి టార్గెట్ ఒక్కటే అనేలా కాంగ్రెస్‌పై మోడీ,మంత్రి కేటీఆర్‌లు చేసిన విమర్శను తిప్పికొట్టారు. క్యారంటీ కార్డు పథకాలతో వారు గ్యారంటీ లేని మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.కాం గ్రెస్ పార్టీని విమర్శించే బిజెపి,బిఆర్‌ఎస్ నాయకులు ఇచ్చిన హామీలు వాటి అమలుపై 2004 నుండి 2014 వరకు జరిగిన అభివృద్ధిపై చర్యకు వచ్చే దమ్ముంటే రావాలని చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,మున్సిపల్ కన్సిలర్లు చిత్తారి పద్మరవిం దర్,పున్న లావణ్యసదితో పాటు ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు,జంగపల్లి ఐలయ్య, ధర్మయ్య, నాయకులు గుగులోతు రాంబాబునాయక్, బోయిని సురేష్, ఎండి హస్సన్,వెన్న రాజు,బూరుగు కిష్టస్వామి, మైదంశెట్టి వీరన్న, చింతకింది శంకర్ పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ జిల్లా ఫుట్బాల్ సెలక్షన్ టోర్నీ

నాలుగో తేదీ సెలక్షన్స్

ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్

రామాయంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త : రామాయంపేట పట్టణంలో స్కూల్ ఫెడరేషషన్ జిల్లా ఫుట్బాల్ సెలక్షన్స్ కోసం టోర్నమెంట్ నిర్వహించబడునని నవంబర్ 4న క్రీడా కార్యక్రమం చేపట్టినట్లు ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి సెలక్షన్లో పాల్గొను క్రీడాకారులు తప్పనిసరిగా పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికేట్ తీసుకొని రావాలని తెలిపారు. అండర్ 13 ఫుట్బాల్ క్రీడాకారులకు పుట్టిన తేది 2010 నుండి 2013 వరకు ఉండాలని కోరారు. అండ్ 17 క్రీడాకారులకు నుండి 2007 వరకు వయసు నిర్ణయించబడిందని, అండర్ 19 క్రీడాకారులకు 2005 పుట్టిన తేదీ ఉండాలని తెలిపారు. ఈ జిల్లా స్థాయి సెలక్షన్ టోర్నమెంట్సు స్థానిక యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సెలక్షన్లో పాల్గొను క్రీడాకారులు రెండో తారీకు సాయంత్రం 6 గంటల వరకు తమ పేర్లు, జట్లు నమోదు చేసుకోవాలని దానికి సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయాలని కచ్చితంగా వయస్సు ప్రకటించిన విధంగాఉండాలని కోరారు.

కాంగ్రెస్‌కు కంతారెడ్డి రాజీనామా

-మైనంపల్లి ఎంట్రీతో మారుతున్న సీన్
-బీఆర్‌ఎస్‌లో చేరిక లాంఛనమేనా?

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్2 ప్రభాతవార్త: మైనంపల్లి ఎంట్రీతో మెదక్ నియోజకవర్గంలో రాజకీయం రణరంగాన్ని తలపిస్తుంది. ముందుగా తన వారసుడు మైనంపల్లి రోహిత్ మెదక్ నుంచి పోటీ చేస్తాడని, అధిష్టానం అండదండలు ఉన్నాయని జోరుగా ఎంఎస్‌ఎస్‌వో పేరున కార్యక్రమాలు చేపట్టారు. దీంతో అధికార బీఆర్‌ఎస్ పార్టీలో గ్రూపులు ఏర్పడి స్థానిక ఎమ్మెల్యేతో పొసగని నేతలంతా మైనంపల్లి వెంట సాగారు. కానీ బీఆర్‌ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ టికెట్‌ను మైనంపల్లి రోహిత్‌కు కాకుండా ప్రస్తుత ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కేటాయించడంతో మైనంపల్లి అధిష్టానంపై ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. మంత్రి హరీష్‌రావుపై అనుచిత వాఖ్యలు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేగింది. అయినప్పటికీ రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కొంత కాలం మౌనంగా ఉన్నా చివరికి అందరూ ఊహించినట్టుగానే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లోకి వస్తున్నారని వార్తలు వస్తున్నప్పటికీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం రెండు టికెట్‌లు కేటాయించరని మైనంపల్లి రాకను స్థానిక నేతలు కొట్టిపారేశారు. అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ రెండు సీట్ల ఒప్పందంతో ఇటీవల మైనంపల్లి హనుమంతరావు తన కుమారుడు రోహిత్‌తో పాటు కొంత మంది అనుచరులతో ఢిల్లీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి వరకు ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌పై నమ్మకంతో ఉన్న నేతలు మైనంపల్లి చేరికతో తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలుస్తుంది.

కాంగ్రెస్ కంతారెడ్డి రాజీనామా

మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి తన అధ్యక్ష పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేశారు. మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరుతున్నారని వార్తలు వచ్చినప్పటి నుంచి ఆయన ఆవేదనకు గురవుతున్నారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించేందుకు కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగిన తనకు అన్యాయం జరిగిందని సన్నిహితులతో ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్, అధిష్టానం పెద్దలపై తమకు నమ్మకం ఉందని, తనకు టికెట్ లభిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. కానీ రెండు టికెట్‌ల హామీతోనే మైనంపల్లి పార్టీలో చేరారనేది ఖరారు కావడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆయన ఆదివారం తన రాజీనామా నిర్ణయాన్ని వెల్లడించారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించేందుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు రుణపడి ఉంటానని, పార్టీ కోసం కృషి చేసిన తనకు రెండు సార్లు టికెట్ కేటాయించకుండా అన్యాయం చేశారనే ఆవేదనతో పార్టీ నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక లాంఛనమేనా?...

డీసీసీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కంతారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. అందుకు బీఆర్‌ఎస్ పార్టీ బంపర్ ఆఫర్ ఇచ్చారన్న ఊహాగానాలు మెదక్‌లో చెక్కర్లు కొడుతున్నాయి. మంత్రి హరీష్‌రావు హామీతోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని, ఇక ఆయన చేరిక లాంఛనమే అన్నట్లు తెలుస్తుంది. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవితో పాటు, వచ్చే ఎంపీ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని మంత్రి ఇచ్చిన హామీతోనే పార్టీలో చేరుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందరూ అనుకున్నట్లుగానే కంతారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరితే గత కొంత కాలంగా ఆయన బీఆర్‌ఎస్ పార్టీ కోవర్టుగా ఉన్నారని సొంత పార్టీ నేతలు చేసిన ఆరోపణలకు బలం చేకూరుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులు

మెదక్ అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మెదక్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి సత్యం, అహింస మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమం క్రింద అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాయిని ప్రసాద్, జంగం శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

శివ్వంపేటలో...

శివ్వంపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త: మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ 152వ జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాంబండలో గాంధీ విగ్రహానికి సర్పంచి తలారి శివులు, పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షులు అక్క మొళ్ల మైసయ్య యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పబ్బా మహేష్‌గుప్త పాల్గొన్నారు. అలాగే గూడూరు గ్రామంలో సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా శ్రమదానం నిర్వహించారు.

వెల్దుర్తి మండలంలో...

వెల్దుర్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం వెల్దుర్తిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నశంకరంపేటలోని గాంధీనగర్ కాలనీలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే గవ్వలపల్లి, చందాపూర్, ఖాజాపూర్, చందంపేట, రుద్రారం, జంగరాయి, గజగట్లపల్లి, కామారం, కొండాపూర్, మందాపూర్ తదితర గ్రామాలలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, అక్టోబర్ 2.ప్రభాతవార్త: మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా గౌడసంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, బిఆర్ఎస్ నాయకులు పంబళ్ల బిక్షపతి, ఆంజనేయులుగౌడ్, సాగర్, శివ్వంపేట బిఆర్ఎస్ అధ్యక్షులు రమణగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

నర్సాపూర్, అక్టోబర్ 2,ప్రభాతవార్త: శాంతి అహింసా మార్గాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానీయుడు మహాత్మాగాంధీ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంటరీ ఇంచార్జీ గాలి అనిల్‌కుమార్, రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీజీ 154 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, హత్నూర మండల అధ్యక్షుడు కృష్ణ, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్, రుస్తుంపేట ఎంపిటీసి అశోక్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, సంగసాని నర్సింగరావు, హత్నూర మండల వర్కింగ్ ప్రసిడెంట్ సత్యం, నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు చార్ల ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మణిదీప్, కార్యదర్శి ప్రసాద్, శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఆంజనేయులు, శివ్వంపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహాచారి, నాయకులు శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్, మన్నె వెంకటేశ్ పాల్గొన్నారు.

మెదక్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

శివ్వంపేట మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

వెల్దుర్తిలో మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న ఎంపిపి

చిన్నశంకరంపేటలో...

నర్సాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు...

నర్సాపూర్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి...

మహాత్మాగాంధీ విగ్రహాష్కరణ

మెదక్ అర్బన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త : గాంధీ ఆశయాలను అనుసరిస్తూ సిఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రజాస్వామ్యబద్ధంగా అహింస పద్ధతిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి ఆర్యవైశ్య సంఘం సభ్యులు నిర్వహించిన ద్విచక్రవాహన ర్యాలీలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాందాస్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఆమె అదనపు కలెక్టర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లి కార్జున్‌గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు రాగి వనజ, జయరాజ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, రాము, శంకర్ పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో...

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆత్మ కమిటీ చైర్మప్ అంజాగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ జయరాజ్, మండల రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు రవీందర్, ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

బిజెపిలో పలువురు చేరికలు

బిజెపిలో చేరిన ఎల్లారెడ్డి గుడా తండా నాయకులు

నర్సాపూర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: మండలపరిధిలోని ఎల్లారెడ్డి గుడా తండాలో సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీలో చేరిన వారిని బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,. అంతేగాక ఎల్లారెడ్డి గుడా తండాలో బిజెపి భూత్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ తో పాటు నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్, భూత్ అధ్యక్షులు శ్రీకాంత్,కార్యదర్శి మోహన్, నాయకులు సుభాష్, రాజు, మమత, రాజేశ్,నవీన్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలియుగ కారణజన్ముడు సిఎం కెసిఆర్

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

కొమురవెల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త : కలియుగ కారణజన్ముడు సిఎం కెసిఆర్ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిష్టంపేటలో పలు అభివృద్ధి పనులను ఆయన సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్, ఎంపిపి కీర్తన కిషన్, జడ్పీటిసి సిద్దప్ప, చేర్యాల ఎఎంసి చైర్మన్ మల్లేశంగౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. సిఎం కెసిఆర్ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు గీస బిక్షపతి, కృష్ణారెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి, అంజయ్య, రవీందర్‌రెడ్డి, రాజు, ఐలయ్య, అకుల నర్సింహులు, బొంగు నాగిరెడ్డి శ ంకరచారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐని బలోపేతం చేయాలి

రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు

ఎన్ఎస్‌యుఐ నూతన మండల అధ్యక్షులను సన్మానిస్తున్న దాసరి రాజు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్ఎస్‌యూఐని బలోపేతం చేయడానికి నూతనంగా నియామకమైన మండలాల అధ్యక్షులు కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు అన్నారు. సిద్దిపేట రూరల్ అధ్యక్షులుగా గ్యార రఘుపతి, చిన్నకోదూరు మండల అధ్యక్షులుగా వాసరి అజయ్, నంగునూర్ మండల అధ్యక్షులుగా పిల్లి మహేష్, నారాయణరావుపేట మండల అధ్యక్షులుగా బోకురి అనిల్‌ను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియమించారని తెలిపారు.ఈ సందర్భంగా వారిని సోమవారం జిల్లా కేంద్రంలో శాలువాలతో ఘనంగా సత్కరించి అయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. తమపై నమ్మకం ఉంచి మండలాల అద్యక్షులుగా నియమించిన రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్,రాష్ట్ర ఇంచార్జి అక్షయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు బడికోల్ రాకేష్ యాదవ్, ఎం.రాకేష్, సంతోష్, భాను తదితరులు పాల్గొన్నారు.

9వ రోజుకు చేరిన ఆశా కార్యకర్తల సమ్మె

మిరుదొడ్డి, అక్టోబర్ 2, ప్రభాతవార్త : అశాకార్యకర్తలు చేస్తున్న సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామిగౌడ్, మండల అధ్యక్షులు అక్కపల్లి బల్‌నర్సగౌడ్, ఉపాధ్యక్షులు అశోక్‌లు అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడారు. కరోనా సమయంలో అశా కార్యకర్తలు అందించిన సేవలు మరవలేనివన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అశా కార్యకర్తలు సమ్మె చేస్తుంటే ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. అశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అంగన్‌వాడీ ఉద్యోగులు

నర్సాపూర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి ఉద్యోగులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సమ్మె సోమవారంతో 22 రోజులకు చేరుకోవడం జరిగింది. కాగా ఈ రోజు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ప్రభుత్వానికి బుద్ధివచ్చేలాచేయాలని వారు కోరారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్‌వాడి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు అన్నపూర్ణ, అంగన్‌వాడి టీచర్లు ధనలక్ష్మి, నాగరాణి, స్వర్ణలత, జనబాయ్, మంజుల, శహనాజ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అంగన్‌వాడి ఉద్యోగులు

వర్గల్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

వర్గల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ మహాత్మగాంధీ వేసిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు విశ్వనాథం, సభ్యులు గౌరిశంకర్‌గుప్త, బాలేష్‌గుప్త, పవన్‌కుమార్‌గుప్త, శంకర్‌గుప్త, లచ్చులుగుప్త, శ్రీనివాస్‌గుప్త, రాజుగుప్త, రమేష్, అమర్‌గుప్త, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్ఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట,అక్టోబర్ 2,ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు 5 వేల ఆర్థిక సహాయం పంపగా మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ సభ్యులు సోమవారం బాధిత కుటుంబసభ్యులకు అందించారు.

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపట్ల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :

దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు, ప త్రికా, మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యుజె(ఐజెయు) సిద్దిపేట జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సేవ్ జర్నలిజం పేరిట దేశ వ్యాప్తంగా గాంధీ జయంతి సోమవారం నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దీంతో టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా శాఖ అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదటు బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల ప త్రికా, మీడియా సంస్థల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణిన అనుసరిస్తుందన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టులపై భౌతిక దాడులు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ స్థాయిలో మీడియా రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలన్నారు. జాతీయ స్థాయి మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ కార్డులు కలిగి ఉన్న జర్నలిస్టులకు రాయితీపై రైల్వే పాస్‌లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గాంధీ విగ్రహానికి అందజేశారు.

తొగుట,కొమురవెల్లిలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు తొగుట మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించా లని ఇండియా జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా శాఖ పిలుపు మేరకు సేవ్ జర్నలిజం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి అల్వాల కృష్ణగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నరేష్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి జూపల్లి నరసింహులు, మాదాసు నాగార్జునతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో అగ్రవర్గాలకే ప్రాధాన్యం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్

నర్సాపూర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీలో అగ్రవర్గాలకే ప్రాధాన్యత నిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో అగ్ర వర్ణాలకే ప్రాధాన్యతనిస్తున్నారే తప్ప బడుగు బలహీన వర్గాలను పట్టించ కోవడం లేదన్నారు. బిఆర్ఎస్‌పార్టీ ప్రజలను మోసం చేస్తు ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఈ విధంగా ప్రభుత్వ భూములు అమ్మలేదని కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రభుత్వ భూములను అమ్ముతున్నారని ఆయన విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అభివృద్ధి చేయలేదన్న నెపంతో రాష్ట్రంలో అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి కేవలం ఒక్క నర్సాపూర్ స్థానాన్ని పెండింగ్‌లో పెట్టారని అన్నారు, మహిళా కమిషన్ సునీతారెడ్డి రాష్ట్రానికి చైర్మన్‌గా కనిపించడం లేదని కేవలం నర్సాపూర్ నియోజకవర్గానికే మహిళా చైర్మన్ గా కనిపిస్తున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఓటమీ చెందుతామన్న భయంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జ్వరం పట్టుకుందని అన్నారు.టిఆర్ఎస్ పేరును బిఆర్ఎస్ పార్టీగా పేరు ఎందుకు మార్చారో చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొగన్నారు.

చెరువులో పడిన వ్యక్తిని కాపాడిన సత్యనారాయణ

చిన్నశంకరంపేట, అక్టోబర్ 2,ప్రభాతవార్త: వినాయక నిమజ్జనానికి వెళ్లి చెరువులో మునిగిన యువకుడిని కాపాడిన మండల పరిధి చెన్నాయిపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామంలోని వినాయకుడిని పురవిధులలో ఊరెగింపుగా తీసుకెళ్లి స్థానికంగా ఉన్న చెరువులో నిమజ్జనం చేపట్టారు. అనంతరం యువకులు స్నానం చేస్తుండగా గ్రామానికి చెందిన రాజు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. మిత్రులు గమనించి కేకలు వేయగా అక్కడే ఉన్న సత్యనారాయణ చెరువులో దూకి రాజును బయటకు తీసి కాపాడారు. దీంతో స్నెహితులు, గ్రామస్తులు సత్యనారయణ ధైర్య సాహసాలు మెచ్చి అభినందించారు.

సమస్యల సాధనకే శాంతియుత సమ్మె

న్యాల్‌కల్, అక్టోబరు 2, ప్రభాతవార్త: సమస్యల సాధన కోసమే శాంతియుతంగా సమ్మె చేస్తున్నట్లు ఈ పంచాయితీ ఆపరేటర్లు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఈ పంచాయితీ ఆపరేటర్లు రక్తదానం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు పేస్కేల్ అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులందరికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యగుల్లో ఎవరైన తిరిగిరాని లోకాలకు చేరిపోతే వారి కుటుంబంలోని ఒకరికి కారుణ్య నియామంక కింద ఉద్యోగం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న అన్ని వసతులు, సౌకర్యాలు సైతం తమకు కల్పించాలని ఈ పంచాయితీ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు సాయిబాబ, ఉపాధ్యక్షులు ప్రభు, ప్రధాన కార్యదర్శి అలివేణిలు డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

దుబ్బాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త: అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్, ల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడి టీచర్లకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఉద్యోగం పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడిలు చేస్తున్న న్యాయపరమైన సమ్మెను తెలంగాణ ప్రభుత్వం స్పందించి, వారి సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ నరేందర్ రెడ్డి, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ విజయ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

వెల్దుర్తి, అక్టోబర్2 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దురిలో సీసీ రోడ్డు పనులను సోమవారం స్థానిక సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

శివ్వంపేట, అక్టోబర్2 ప్రభాతవార్త: చిన్ననాటి నుండి తమతో పాటు ఒకే పాఠశాలలో చదువుకున్న మిత్రుని కుటుంబాన్ని తోటి మిత్రులు ఆర్థికంగా ఆదుకున్న ఉదార స్వభావమిది. తమతో చదువుకున్న శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన విభూది యాదగిరి అకాల మరణం చెందడంతో 2004-05 ఏడవ తరగతి సహచర మిత్రులు కలిసి రూ. 7,500 సోమవారం కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కంటి వినోద్, పెంజర్ల మహేష్, కుల్ల శ్రీనివాస్, తాటి సాయిబాబా, మస్కూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, అక్టోబర్ 2,ప్రభాతవార్త: మండల పరిధి చందాపూర్ గ్రామానికి చెందిన కిషన్ ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి 5 వేల ఆర్థిక సహాయం పంపగా సర్పంచి పడాల రమాదేవి సోమవారం బాధిత కుటుంబసభ్యులకు అందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, అక్టోబర్2 ప్రభాతవార్త: మాసాయిపేట మండల పరిధిలోని కొప్పులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచి సత్తమ్మ ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి సోమవారం కొప్ప

నేడు మండలంలో మంత్రి హరీష్‌రావు పర్యటన

ములుగు, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): మండలపరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటించనున్నట్లు వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని బండమైలారం, బహిలంపూర్, మామిడ్యాల, చిన్న తిమ్మాపూర్‌లలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పారిశుధ్యంలో కార్మికులది కీలకపాత్ర

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

మున్సిపల్ సిబ్బందిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త : పట్టణ పారిశుధ్యంలో కార్మికుల పాత్ర కీలకం అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించారు. అనంతరం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో చురుకుగా పాల్గొంటున్న జనగామ లక్ష్మినారాయణ, దూడెం నాగభూషణం, పూదరి చంద్రమౌళితో పాటు పారిశుద్యం మెరుగు పరచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులు ప్రభాకర్, గడిపె వెంకటవ్వలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, వాల సుప్రజనవీన్‌రావు, దొడ్డి శ్రీనివాస్, వ్లపు రాజు, బొజ్జ హరీష్, కోఆప్షన్ సభ్యులు శ ంకర్‌రెడ్డి, ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియోషన్ యూత్ కమిటీ ఎన్నిక

పాస్టర్స్ అసోసియోషన్ యూత్ కమిటీ

హుస్నాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త : పాస్టర్స్ అసోసియోషన్ నియోజకవర్గ యూత్ కమిటీని సోమవారం ఆ కమిటీ అధ్యక్షులు ఐజాక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా పెద్దెల్లి అబ్రహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటి నియోజకవర్గ అధ్యక్షునిగా పెద్దెల్లి ఆశీష్, ఉపాధ్యక్షులుగా ఇస్సాక్, కరుణాకర్, కార్యదర్శిగా వనకర్, సహాయ కార్యదర్శిగా జగదీశ్, కోశాధికారిగా రవిందర్, సహాయ ఉపకోశాధికారులుగా శామ్యూల్, అభిషేక్, ముఖ్య సలహాదారులుగా ప్రశాంత్, ప్రతాప్, ఈసి మెంబర్లుగా తిరుపతి, జన్సర్, తిమోతి, సుమన్, ప్రశాంత్, ప్రేమ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

భూ నష్ట పరిహారం చెల్లించాలి : శివలింగు కృష్ణ

భూ నష్ట పరిహారం చెల్లించాలంటు నిరసన చేపట్టిన రైతులు

కొండపాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త : కాలువ నిర్మాణ పనుల్లో భూములు కోల్పోయిన వారికి వెంటనే భూ నష్ట పరిహారం చేలి ంచాలని పిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం లకుడారం శివారులో కాలువ నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి చేరుకొని కొంత సేపు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నుండి తపస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని కాలువల ద్వారా సరఫరా చేయడానికి లకుడారం, మేదినిపూర్, మాత్‌పల్లి, కోనాయిపల్లి, మంగోల్, తపస్‌పల్లి గ్రామాల రైతుల నుండి ప్రభుత్వం భూములు తీసుకుందన్నారు. భూములు తీసుకొని రెండు సంవత్సరాలు గడిచిపోతున్న ఇప్పటి వరకు నష్ట పరిహారం చేల్లించక పోవడం రైతులను చిన్న చూపు చూడడమే అన్నారు. ఇపపటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే భూ నష్ట పరిహారం చేల్లించాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బూర్గు రవీందర్, యాదగిరి, ఈర మల్లేశం, ఎర్రోళ్ల మల్లేశం, కనకయ్య, మధు, కంకనాల నరేష్, భాస్కర్‌తో పాటు లకుడారం, తపస్‌పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సింహగర్జన ర్యాలీని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ముదిరాజ్ జెఎసి నాయకులు

మర్కుక్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): 4న గజ్వేల్ పట్టణంలో నిర్వహించనున్న ముదిరాజ్ సింహగర్జన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని నియోజకవర్గ జెఎసినాయకులు గుంటుకు శ్రీను, కుంట సత్యంలు పిలుపునిచ్చారు. సోమవారం మర్కుక్‌లో వారు మాట్లాడుతూ సింహగర్జన ర్యాలీకి మండలంలోని ప్రతి గ్రామం నుండి ముదిరాజ్‌లు అందరూ పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మన హక్కుల సాధనకై గజ్వేల్ ర్యాలీ రాష్ట్ర వ్యాప్తంగా దిక్సూచిగా నిలవాలని పేర్కొన్నారు. చట్టసభల్లో మన వాటా మనకు దక్కేవిధంగా, ముదిరాజ్ కార్పోరేషన్, ముదిరాజ్ బంధు పథకాలను ఏర్పాటు చేసేలా ఉద్యమించాలని సూచించారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు జయమ్మ, సురేష్, సత్యం, సత్యనారాయణ, భాస్కర్, దామోదర్, దేవేందర్, చంద్రం, స్వామి, కృష్ణ, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ

కొండపాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త : సీఎం సహనిధి పేదలకు వరం లాంటిదని ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొల సద్గుణ అన్నారు. సోమవారం కుకునూరుపల్లికి చెందిన పి. క్రిష్ణవేణికి రూ॥ 55 వేల, పి. నవీన్‌కు రూ॥ 25 వేలు, బోబ్బాయిపల్లికి చెందిన గాండ్ల క్రిష్ణకు రూ॥ 55 వేల, దండుగుల బాల్‌రాజ్‌కు రూ॥ 25 వేల, ముద్దాపూర్ గ్రామానికి చెందిన కొంతం బాలవ్వకు రూ॥ 60 వేల విలువ గల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారిని ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం సహాయ నిధి అదుకుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కొల శ్రీనివాస్, వార్డు సభ్యులు శ్రీలత అనిల్, రాచకొండ కనకయ్య, నాయకులు కొల రవీందర్, ఉమార్‌ఖాన్, కొంతం రవి, పాల నరేష్, కొల బాల చందర్, బురమైన నర ్సంలు, గొటి స్వామి, రెప్పాల స్వామి, తూం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బోబ్బాయిపల్లిలో ఎన్ఆర్ఈజిఎస్ సమావేశం నిర్వహించి పలు పనులకు తీర్మానాలు చేశారు.

సిద్దిపేటలో గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

కొమురవెల్లిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు...

గజ్వేల్‌లో ఎఫ్‌డిసి చైర్మన్, మున్సిపల్ చైర్మన్...

ములుగులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మర్కుక్ ఎంపిడిఓ కార్యాలయంలో..

చేబర్తిలో పండ్లు పంపిణీచేస్తున్న దృశ్యం

గజ్వేల్‌లో ప్రతాప్‌రెడ్డి, పిఆర్‌టియు నాయకులు..

మంగోల్‌లో గాంధీ జయంతి నిర్వహించిన దృశ్యం

గ్రామ గ్రామాన జాతిపిత గాంధీ 154వ జయంతి వేడుకలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/కొమురవెల్లి/తొగుట, అక్టోబర్ 2, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఇమామ్(అత్తు) అధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మీ, కలిమొద్దీన్, మజర్‌మాలిక్, శంకర్, బిక్షపతి, గయాజుద్దీన్, మధు, రజిత తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు ఆధ్వర్యంలో...

పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు అదరాసుపల్లి శశిధర్‌శర్మ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీచౌక్‌లోగల గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు పంతం వెంకటరాజు, అస లక్ష్మణ్, భాస్కర్‌రెడ్డి, బాపురెడ్డి, నరసింహ్మారెడ్డి, శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్, రామకృష్ణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, కిషన్‌రెడ్డి, కెవిఎన్‌రెడ్డి, పవన్ కుమార్, రాంచంద్రారెడ్డి, మహమ్మద్ రఫీ, నర్సింలు, మురళికృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో

సిద్దిపేట వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అభయజ్యోతి మనోవికాస కేంద్రంలో విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు గంప కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, కృష్ణ వేణి, హరికిరణ్, వేణుగోపాల్, శంకర్, సంతోష్, సుప్రియ, వీరేశం, రమేష్, నాగరాజు, వీరేశం, వెంకటేశం, జోజీ పాల్గొన్నారు. అలాగే లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హనుమాన్‌నగర్‌లో...

సిద్దిపేట పట్టణంలోని 18వ వార్డులో గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతాబాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కిషన్, సురేందర్, అభి, అరవింద్, బాలరాజు, నరేష్, ముత్తి హరీష్ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

మండల కేంద్రంలోని కొమురవెల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శంకరలింగం, అంబటిపల్లి బుచ్చిలింగం, కాపర్తి కృష్ణమూర్తి, మాంకాల నగేష్, కాపర్తి మల్లికార్జున్, అంబటిపల్లి నాగరాజు, ఈశ్వర్, రావికంటి సత్యనారాయణ, బుచ్చయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా హ్యూమన్‌రైట్స్, కన్స్యూర్ పోరం యాక్టివ్ మెంబర్, కొమురవెల్లి మండల అధ్యక్షులు అంబటిపల్లి ఈశ్వర్ అధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.

తొగుటలో...

మండల కేం ద్రంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు స్వామి, లతనరేందర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, తిరుపతి, కృష్ణ, శ్రీనకర్‌రెడ్డి, నర్సింలు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): మహాత్మగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్‌చైర్మన్ జకియొద్దీన్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, బాలమణి, ఉప్పల మెట్టయ్య, రహీం, గుంటుకు శిరీషరాజు, కిషన్‌రెడ్డి, చందన, బొగ్గుల చందు, పంబాల అర్చనశివకుమార్, అల్వాల బాలేష్, అత్తెల్లి శ్రీనివాస్, శీర్ల శ్యామల మల్లేశం, నంగునూరి సత్యనారాయణ, గంగిశెట్టి రాజు పాల్గొన్నారు.

యువజన సంఘాల ఆధ్వర్యంలో...

మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో సోమవారం అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద యువజన సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశబోయిని నర్సింలు మాట్లాడుతూ మహాత్మగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం మహాత్మగాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ శీల సారం ప్రవీణ్, గుంటుకు శ్రీనివాస్, రాచకొండ ప్రశాంత్, దేవులపల్లి మనోహర్‌యాదవ్, గుంటిపల్లి కుమార్, పూదరి నర్సింలు, గంగిశెట్టి నర్సింలు, రాజుయాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ములుగులో...

ములుగు, అక్టోబర్ 2(ప్రభాతవార్త): జాతిపిత మహాత్మ గాంధీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ జహంగీర్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు కుక్కల బాబు గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్దగల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ శ్రీనివాస్‌గౌడ్, సెక్రటరీ నర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, కొన్యాల బాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు దాస జగదీశ్వర్, కడపల నర్సింహారెడ్డి, చంటి రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో...

మర్కుక్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): గాంధీ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, యువజన సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపిపి పాండు గౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని గణేష్‌పల్లి, అంగడికిష్టాపూర్, నర్సన్నపేట, చేబర్తి, పాతూరు, ఇప్పలగూడెం, పాములపర్తి, మర్కుక్, భవానందపూర్, దామరకుంట, శివారువెంకటాపూర్, కర్కపట్ల, కాశిరెడ్డిపల్లి, వర్గరాజ్‌పూర్, ఎర్రవల్లి తదితర గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భాస్కర్, భాగ్యబిక్షపతి, మాధవిరాజిరెడ్డి, ఎంపిటిసిలు కృష్ణయాదవ్, ధనలక్ష్మికృష్ణ, గోలి నరేందర్, ఎంపిఓ లింగం, సూపరింటెండెంట్ ప్రభాకర్ పాల్గొన్నారు.

చేబర్తిలో...

మర్కుక్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో సర్పంచ్ అశోక్, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్‌గుప్త ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి ముదిరాజ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియులో...

గజ్వేల్ టౌన్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి, తీగుళ్ల లింగంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గాంధీ చూపిన దారిలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.రామకృష్ణారెడ్డి, కె.హనుమంతరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.కనకరాములు, టి.బాలుచరణ్, రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, బి.పోచయ్యగౌడ్, యాదగిరి, భాస్కర్, జిల్లా అసోసియేట్‌అధ్యక్షుడు సిహెచ్.నాగరాజు, కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, మండల కార్యదర్శి వేణు, మాజీ అధ్యక్షుడు బషీరుద్దీన్, జానకిరామ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, విశ్వేశ్వర్, మధుసూదన్‌రెడ్డి, హరిహరప్రసాద్, కాశినాథం, నర్సింహారెడ్డి, సంతోష్‌రెడ్డి, ప్రవీణ్‌చారి పాల్గొన్నారు.

కొండపాక, కుకునూరుపల్లి మండలంలో...

కొండపాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త : గాంధీ జయంతి వేడుకలను సోమవారం కొండపాకతోపాటు, కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్, మాత్‌పల్లి, మేదినిపూర్, బొబ్బాయిపల్లి, లకుడారం, వెలికట్ట, దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, బందారం సిర్సనగండ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో సర్పంచులు కిరణ్‌కుమార్, మహిపాల్, దశరథం, కొల శ్రీనివాస్, ఉమా, రవీందర్, చిట్టి మాధురితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు లగిశెట్టి కనకయ్య పాల్గొన్నారు. గాంధీ జయంతి రోజునే స్వర్గీయ మాజీ ప్రదాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు సహితం ఉన్నపటికిని ఆయన జయంతి వేడుకలను ఎవరూ నిర్వహించక పోవడం గమనార్హం.



మహాత్మాగాంధీకి వినతిపత్రం అందజేస్తున్న పోరాట సమితి సభ్యులు

గాంధీకి వినతిపత్రం అందజేసిన నాయకులు

బెజ్జంకి, అక్టోబర్ 2, ప్రభాతవార్త : బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్‌లో కలపాలని డిమాండ్‌చేస్తూ సోమవారం కరీంనగర్‌జిల్లా పోరాటసమితి సభ్యులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నిర్ణయానికి వ్యతిరేకంగా కొంత మంది నాయకుల అర్థిక స్వాలంభన కోసమే బెజ్జంకిని సిద్దిపేట జిల్లాలో కలిపారని మండిపడ్డారు. మండల ప్రజలు పడుతున్న అవస్తలు నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వెంటనే మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపాలన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పోరాట సమితి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం : ఎంపిపి

మర్కుక్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): ప్రజా సంక్షేమమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి పాండుగౌడ్ అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిని భారతమ్మ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో రూ.22వేల చెక్కు మంజూరు కాగా సోమవారం ఆమె కుటుంబసభ్యులకు చెక్కును ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఎంపిటిసిలు నరేందర్, ధనలక్ష్మికృష్ణలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల కనకయ్య, మహేష్, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు

కొహేడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త : మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం ఈజీఎస్ నిధుల నుంచి రూ.1.25 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని సర్పంచ్ పెర్యాల నవ్యదేవేందర్‌రావు తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, ఇటీవల కొహేడ గ్రామ పంచాయతీ దుకాణ సముదాయముల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లకు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఇచ్చిన హామీని ప్రకారం మంజూరు చేశారన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లకు అమె కృతజ్ఞతలు తెలిపారు.

పథకాల పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ సర్కారు

బెజ్జంకి, అక్టోబర్ 2, ప్రభాతవార్త: పథకాల పేరుతో ప్రజలను పక్కదోవపట్టిస్తూ బిఆర్ఎస్ నాయకులు ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో పర్యటించి పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అరు గ్యారంటీ స్కీములను అమలు చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, మాంకాళి ప్రవీణ్, కుమార్, హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణ

మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

చేర్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : చేర్యాల పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టంలో కడవేర్గు క్రాస్ వద్ద మున్సిపల్ కౌన్సిలర్లు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన జర్నలిస్టులు...

ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపు మెరకు స్థానిక గాంధీ సెంటర్ వద్ద చేర్యాల జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు కేంద్ర రైల్వే పాసులు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

లంబోధరుడి లడ్డూను కైవసం చేసుకున్న నటరాజు గౌడ్

శివ్వంపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన లంబోధరుడి విగ్రహాన్ని గౌడ సంఘం యువకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం యువకులు నిమజ్జనం చేస్తున్న క్రమంలో లడ్డును వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు పి. నటరాజు గౌడ్ 16 వేల పాట పాడి కైవసం చేసుక

కందిలో కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించిన ప్రభాకర్

రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతాం

కెవిపిఎస్ మండల అధ్యక్షులు బి ప్రభాకర్

కంది, అక్టోబరు 2, ప్రభాతవార్త: కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రమైన కందిలోని బస్టాండ్ వద్ద కెవిపిఎస్ జండాను కెవిపిఎస్ మండల అధ్యక్షులు బి ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పి అశోక్ మాట్లాడుతూ 1998 అక్టోబరు 2న ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం సంఘం ఏర్పడిందన్నారు. సంఘం ఏర్పడి 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం, దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందన్నారు. కుల వివక్షత, అంటరానితనం వ్యతిరేకంగా పోరాడుతుందని మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ రక్షణ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, మండల కార్యదర్శి కుమార్, నాయకులు నర్సింలు, బిక్షపతి, రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్ ఎనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శేఖర్, సిఐటియు నాయకులు శంకరయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన చౌటకూరు కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

చౌటకూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో చేరినట్లు నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ఇతర రాజకీయ పార్టీలో దక్కని గౌరవం, అభిమానం ఒక్క బిఆర్ఎస్ పార్టీలోనే నాయకులు, కార్యకర్తలకు దక్కుతుందన్నారు. ప్రతి పల్లె బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి వైపు దూసుకుపోతోందన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన రేజింతల్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

సదాశివపేట, అక్టోబరు 2, ప్రభాతవార్త: మండలలోని రేజింతల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలకు చెందిన నాయకులు సోమవారం మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడిల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయా పార్టీల నాయకులకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పార్టీ ఖండువాలు కప్పి కారెక్కించుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నాయకులు వివరించారు. సర్పంచ్ నిర్మల రమేష్, ఉప సర్పంచ్ మధుకర్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల బిఆంఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నందికంది ఎంపిటిసి సభ్యులు సునిత సుధాకర్, సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, సంగమేశ్వర్, ఆత్మ కమిటి డైరెక్టర్ నబి సాబ్, శేఖర్ మిట్టప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

హత్నూర అక్టోబరు 2,ప్రభాతవార్త: నేటి యకవతకు మహాత్మగాంధీ అనుసరించిన విధానాలను ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డి అన్నారు.ఆదివారం హత్నూర మండలం పన్యాల గ్రామాంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ విగ్రహంను, పన్యాల గ్రామానికి చెందిన దివంగత బిఆర్ఎస్‌నేత,హత్నూర సొసైటి వైస్ చైర్మేన్ మహమ్మద్ అక్బర్ విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అహింసమార్గం దగ్గరదారిఅని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో నర్సాపూర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడులేనంత అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ పథకాల ఆమలుకు సి.ఎం.ప్రత్యేక చోరవతో నిధులు కెటాయించారని అన్నారు. తాగునీరు,సాగునీరు,రహదారుల అభివృద్ధికి ప్రత్యేక కృషితో సి.ఎం.నిధులు కెటాయించారని అన్నారు. దివంగతనేత అక్బర్ సేవలను కొని యాడారు. పార్టీప్రజప్రతినిధులు, అధికారుల సహకారంతో నియోజకవర్గంను ప్రగతిబాటలో నిలపడం జరిగిందని అన్నారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ శ్వేతబుచ్చిరెడ్డి,ఎంపిపి నర్సింలు,పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,మెదక్‌జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ చంద్రాగౌడ్,కోఆప్షన్ మన్‌సూర్,నాయకులు అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి ఆశా వర్కర్ల వినతి

రూ.18వేల వేతనం ఫిక్స్ చేయాలని డిమాండ్

కొండాపూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొండాపూర్‌లో సోమవారం ఆశ వర్కర్లు జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి సిఐటి యు మండల కన్వీనర్ బాబురావుతో కలిసి వినతి పత్రం అందచేశారు. అంతకు ముందు గాంధీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు ఘన నివాళులు అర్పించారు. ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు తుల్జమ్మ, అనిత, విజేత, అమృతమ్మ, ప్రేమలమ్మ, బాలమ్మపాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావు పర్యటన దృష్ట్యా మందస్తు అరెస్టులు

రామాయంపేట/రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 2, ప్రభాతవార్త ః రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు సోమవారం రామాయంపేట పటణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి రాగా మందుస్తుగా పోలీసులు స్థానిక బిజెపి నాయకులను, దీక్షలు చేస్తున్న అంగన్వాడీ, ఆశ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని సాయంత్రం వరకు నిర్బందించారు. బిజెపి నాయకులను, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లో ఉంచగా, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను మాత్రం స్థానిక మహంకాళీ దేవాలయంలో పోలీసుల పహారాలో దేవాలయ గేట్లకు తాళాలు వేసి నిర్బందించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఇంకా ఎంతకాలం పోలీసుల నీడలో తిరుగుతారని ప్రశ్నించారు. ఇలా ముందస్తు అరెస్టుల కన్నా ప్రజలకు మంచి పనులు చేస్తూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిస్తే ఇలాంటి అరెస్టులు ఉండవు కదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి నాయకులు పోచమ్మల అశ్విని శ్రీనివాస్, చింతల శేఖర్, శంకర్‌గౌడ్, వెల్ముల రమేష్, బచ్చురాజ్‌పల్లి శ్రీనివాస్, సతీష్‌రావు, శీలం అవినాష్‌రెడ్డి, దయానందరెడ్డిలు కోరారు. కాగా సీఐటీయు నాయకురాలు బాలమణితో పాటు మరో అంగన్వాడీ టీచరుకు పోలీసులు అనుమతి ఇవ్వడంతో వారు మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు.

జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావు

మల్గిలో గాంధీ జయంతి వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

చౌటకూరులో గాంధీ జయంతిని జరుపుకుంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గాంధీజీ సేవలు మరువలేనివి

జహీరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను ఆయా పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి నాయకులు, పాలకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు నామ రవికిరణ్, మైపాల్‌రెడ్డి, మంజుల కౌలాస్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బండి మోహన్, ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మాజీ కౌన్సిలర్లు కండెం సుజాత, రాజ శేఖర్, ఎంపి ఖాజా మియా, శుక్లవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ..

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు అందుకుంటున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజ్‌గోపాల్, ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, ఉపాధ్యక్షులు పాండయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గంటాజి రాజ్‌గోపాల్, తులసి దాస్, శ్రీనివాస్, సత్యనారాయణ, గిన్నేర్‌పల్లి విట్టలయ్య, అంజయ్య, పూర్ణచందర్, బడంపేట శ్రీనివాస్, శ్యామ్ కుమార్, గౌతం, విజయ్‌కుమార్, వెంకట్, వేణుగోపాల్, రాజ్‌కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కల్వ సంగమేశ్ పాల్గొన్నారు.

కొన్యాల గ్రామంలో గాంధీ జయంతిలో పాల్గొన్న గ్రామస్థులు

న్యాల్‌కల్ మండలంలో..

న్యాల్‌కల్, అక్టోబరు 2, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జంయతి వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని విద్యాలయాల్లో, పంచాయితీ కార్యాలయాల్లో గాంధీజి చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. మండలంలోని మల్గి గ్రామంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో జరిగిన జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఉపాధ్యక్షులు జెట్‌గొండ మారుతి యాదవ్, ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, పంచాయితీ కార్యదర్శి గోవర్ధన్, వార్డు సభ్యులు, నాయకులు, అధికారులు సిద్దారెడ్డి, విఠల్, మాణిక్, అంబిక, సలీముద్దీన్, విఠల్, మారుతి, బస్వరాజ్, శాంత్‌కుమార్, మాణిక్, చోటు మియా, బక్కన్న, వైద్యనాథ్, చంద్రయ్య, దేవిడ్, రంగమ్మ, మహేష్, నగేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరు మండల కేంద్రంలో..

చౌటకూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో జాతి పిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గాంధీ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి చేరుకున్న గ్రామస్థులకు, సిబ్బందికి మిఠాయిలు పంచి గాంధీజి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఆర్ఐ యాదగిరి, నాగరాజు, పంచాయితీ కార్యదర్శి సందీప్ గౌడ్, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శివకుమార్ పాల్గొన్నారు.

నాగల్‌గిద్ద మండలంలో..

నాగల్‌గిద్ద, అక్టోబరు 2, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. గాంధీజి చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు పండర యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేత్రి పండరి, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, అంజిరెడ్డి, అనిత గుండేరావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త: రామచంద్రంపురం మండలంలోని ఆయా డివిజన్‌లలో సోమవారం మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, సండే మార్కెట్ వద్ద ఉన్న బాల విహార్ పార్కులోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో గల గాంధీ విగ్రహానికి కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డిలు మాట్లాడుతూ మహాత్ముడు సమాజానికి అందించిన సేవలను, శాంతి మార్గాన్ని స్మరించుకున్నారు. ఓల్డ్ రామచంద్రాపురం లో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో మాజీ శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్‌వి భూపాల్‌రెడ్డితో కలిసి కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి గాంధీజికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, నాయకులు సిఎం మల్లేష్, మహేందర్‌రెడ్డి, గడ్డం కుమార్, ఎల్వర్తి మల్లేష్, ఆలూరి లక్ష్మీనారాయణ, చాంద్, రవి, అబ్దుల్, గఫార్, మంగలి మాణయ్య, కిరణ్‌గౌడ్, చాలకి నర్సింహా, సజ్జ యాదయ్య, బల్లూ అశోక్, రాగం యాదయ్య, బంటు నర్సింహా, బేగరి నర్సింహా, దాస్, అలీ బాబా, కుమ్మరి సత్యనారాయణ, నర్సింహారెడ్డి, ప్రతీ గౌడ్ పాల్గొన్నారు.

హత్నూర మండలంలో...

హత్నూర అక్టోబరు 2,ప్రభాతవార్త: జాతిపితా మహత్మ గాంధీ జయంతిని హత్నూర మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. హత్నూర మండలంలోని వివిద గ్రామాలలో గల మహత్మగాంధీ విగ్రహాలకు పూల మాలలువేసి నివాళులు అర్పించారు.మండలంలోని కొన్యాల, దౌల్తాబాద్,గుండ్లమాచునూర్,నస్తీపూర్ తదితర గ్రామాలలో గల గాంధీవిగ్రహాలకు పూలమాలలువేసి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, రాజకీయపార్టీలనేతలు,యువజన సంఘాల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.ఈసందర్భంగా గంధీజీ సేవలను, త్యాగాలను,ఆయన అనుసరించిన అహింస మార్గం,స్వతంత్ర పోరాటంలో ఆయన పాత్ర గురించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి మున్సిపాలిటి అక్టోబరు 2,ప్రభాతవార్త: జాతిపితా మహాత్మగాంధీ జయంతిని సంగారెడ్డిలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆవరణలో గలగాంధీ విగ్రహానికి వివిద సంఘాలు, రాజకీయపార్టీల నేతలు,ప్రజాప్రతినిధులు గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గాందీజి సేవలను కొనియాడారు.సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, కమీషనర్ సుజాత,పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొని వివాళులు అర్పించారు.

శ్రీనివాస్‌నగర్ కాలనీలో గాంధీ తాతకు నివాళులు అర్పిస్తున్న కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్

ఇచ్చిన మాట ప్రకారం రెవెన్యూ డివిజన్ ఇచ్చాం

పద్మక్కను ఆశీర్వదించండి

రామాయంపేటలో మంత్రి హరీష్‌రావు

రామాయంపేట/రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 2, ప్రభాతవార్త ః రానున్న ఎన్నికలలో మెదక్ నియోజకవర్గంలో జనబలం-ధనబలం మధ్యే పోటీ జరగనుందని, ఎన్నికలు రాగానే వచ్చే వారిని కాకుండా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే వారిని గెలిపించాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 45 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేష్‌లతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. అంతే కాకుండా నూతనంగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్ కేంద్రంలో డివిజన్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే నమ్మకమని, 50 ఏండ్లు పాలించి దగా చేసిన కాంగ్రెస్ అంటే అబద్ధమని గ్రహించారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే డీలిమిటేషన్‌లో రామాయంపేట నియోజకవర్గం కోల్పోయిందన్నారు. అప్పటినుండి తన ఉనికిని కోల్పోతున్న తరుణంలో మళ్లీ కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కోరిక మేరకు రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. అంతేకాకుండా వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఏకంగా 45 కోట్ల రూపాయల నిధులను కేటాయించామని ఆయన పేర్కొన్నారు. గతంలో మెదక్, కామారెడ్డి లాంటి ప్రాంతాలకు వెళ్లి డిగ్రీ చేయాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఈ ప్రాంత విద్యార్థుల కోసం మన రామాయంపేటలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో వైద్య సేవలు ఎంతో మెరుగుపడ్డాయని ప్రస్తుతం రాష్ట్రం లో జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు అవుతాన్నయన్నారు. అదే క్రమంలో ఈనెల 5న మెదక్ జిల్లా కేంద్రంలో 120 కోట్ల రూపాయలతో, 500 పడకలతో నిర్మితం కాబో తున్న మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2001లో జడ్పీటీసీగా

బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

రామాయంపేట ప్రజలు పెట్టిన మొక్క ఈ పద్మక్క అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో డిప్యూటి స్పీకర్‌గా, ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజ లకు జీవతకాలం రుణపడి ఉంటానని ఉద్వేగ్న భరితం గా అన్నారు. ఎన్నో ఏళ్ల కల ఈనాడు నిజమయిందని, ఈ ప్రాంత చిలకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు సంతోషకరమన్నారు.ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ 50 ఏళ్ల కాంగ్రెసన పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా దివాళా తీసిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లు అవు తుందని, ఈ పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారని కొనియాడారు ఇంచార్జి ఆర్‌డీవో జయచంద్రారెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, రామాయంపేట, మెదక్ మున్సిపల్ చైర్మెన్‌లు పల్లె జితేందర్‌గౌడ్, టి. చంద్రపాల్, వైస్ చైర్మెన్‌లు పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మల్లికార్జున్ గౌడ్, జడ్పీటీసీలు సంధ్య, కృష్ణారెడ్డి, పీఏసిఎస్ చైర్మెలు బాదె చంద్రం, అందె కొండల్‌రెడ్డి, నిజాంపేట ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, మండల అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చంద్రపు శోభ కొండల్‌రెడ్డి, మల్యాల కవితా కిషన్, దేవుని జయరాజు, చిలుక గంగాధర్, సరాఫ్ సౌభాగ్య శ్యామ్, కో ఆప్షన్ సభ్యులు పాతూరి ప్రభావతి కిరన్, ఎస్‌కె. అహ్మద్, ఐరేని బాలు, మహ్మద్ కౌసర్‌బేగం, మహాంకాళి దేవస్థాన కమిటీ డైరెక్టర్‌లు మర్కు దత్తు సాగర్, బస్సన్నపల్లి రాజు యాదవ్, చింతల రాములు, కొత్త శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

మంత్రి తన్నీరు హరీష్ రావు

దుబ్బాక, అక్టోబర్ 2, ప్రభాతవార్త: దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యంమని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం దుబ్బాక పట్టణంలో సమీకృత భవన కార్యాలయ సముదాయమును ఎమ్మెల్యే రఘు నందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పి చైర్‌ప ర్సన్ రోజా శర్మ,తో కలిని ప్రారంభిచారు. అనంతరం డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద స్వర్గీయ శ్రీ సోలిపేట రామలింగారెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా రామలింగా రెడ్డి విగ్రహ నికి సోలిపేట సుజాత, సతీష్ రెడ్డి లు పూలమాలలు వేసి ఘనంగా ఆవిష్కారించారు. ఈ సందర్భంగా మం త్రి హరీష్ రావు మాట్లాడుతూ.. లింగాన్న విగ్రహాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కారిస్తానని ఊ హించలేదు. ఇలా జరుగుతుందని అనుకోలేదు అన్నారు. రామ లింగారెడ్డి శంకుస్థాపన చేసిన పనులకే బిజెపి ఎమ్మెల్యే రఘు నందన్ రావు రిబ్బన్ కట్ చేశాడే తప్ప ఈ

రామలింగారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కారిస్తున్న సోలిపేట సుజాత, సతీష్ రెడ్డి

మూడేళ్లలో దుబ్బాక కు చేసిందేమీ లేదు కానీ... చీరలు సారెలు ఇస్తుండు అని అన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఉద్యమమైనా ముందుండే నాయకుడు మన సోలిపేట రామలింగా రెడ్డి అని అన్నారు. భవిష్యత్తులో లింగాన్న కుటుంబాన్నికి రాజకీయంగా తీసుకెళ్లెందుకు మా వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యమ్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడి, కడతల రవీందర్ రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, పిఎస్‌సిఎస్ శేర్ల కైలసం, రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, భూంపల్లి మనోహర్ రావు, కోమాటిరెడ్డి, వెంకటనర్సంహ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుంది

ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): గజ్వేల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో మంగళవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతులమీదుగా వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో రింగ్‌రోడ్డు, మోడల్ బస్టాండ్, మాతా శిశు ఆరోగ్యకేంద్రం, రైల్వేస్టేషన్‌తో పాటు పట్టణంలోని అంబేద్కర్ షాపింగ్ కాంప్లెక్స్, పద్మశాలి ఫంక్షన్ హాల్‌లను ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ రైల్వేస్ట